भा. कृ. अनु. प.- केंद्रीय कपास अनुसंधान संस्थान, नागपुर
ICAR-Central Institute for Cotton Research, Nagpur
An ISO 9001:2015 Certified Organisation

# ప్రత్తి సాగు- పదవ వారపు సలహా, 13 ఆగష్టు 2024 నుండి 19 ఆగష్టు 2024 వరకు

| ఆంధ్ర ప్రదేశ్ | | గత వారంలో అసలైన వర్షపాతం (mm) | | | | | వచ్చే వారంలో వర్షపాతం అంచనా (mm) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ఆగష్టు | | | | | ఆగష్టు | | | | |
| | | 19 | 20 | 21 | 22 | 23 | 25 | 26 | 27 | 28 | 29 |
|  | గుంటూరు | 0 | 0 | 0 | 0 | 20 | 16 | 5 | 2 | 1 | 1 |
| | ప్రకాశం | 0.8 | 0 | 0 | 0 | 4 | 16 | 4 | 1 | 1 | 1 |
| వర్షపాతం మొత్తం మరియు రంగు | | 0.1 to 2.4 mm | | 2.5 to 15.5 mm | | 15.6 to 64.4 mm | | 64.5 to 115.5 mm | | 115.6 to 204.4 | |
| వర్షపాత వర్గం | | చాలా తక్కువ వర్షపాతం | | తేలికపాటి వర్షపాతం | | మోస్తరు వర్షపాతం | | భారీ వర్షపాతం | | అతి భారీ వర్షపాతం | |

## పంట పరిస్థితి:

**గుంటూరు ప్రాంతం లో పంట 21 రోజులు శాఖీయ దశలో ఉంది. ముందు వేసిన పంట 30 రోజులు శాఖీయ దశలో ఉంది. రసం పీల్చే పురుగుల ఉధృతి ఆర్థిక సహాన స్థాయిలకన్నా తక్కువగా ఉంది.**

**నంద్యాల ప్రాంతం లో పంట 45 నుండి 80 రోజులలో ఉంది, పంట శాఖీయ నుండి గూడ దశలో ఉంది, తామర పురుగుల ఉధృతి ఆర్థిక సహాన స్థాయిలకన్నా తక్కువగా మరియు పచ్చ దోమ ఉధృతి ఆర్థిక సహాన స్థాయిలకన్నా ఎక్కువగా ఉంది.**

## సలహా:

ఎకరాకు భాస్వరం 60 kg , 50 kg నత్రజని మరియు 20 kg పోటాష్ ఎరువులు విత్తిన 30 రోజులల లోపు వేసుకోవాలి. ఎక్కువ నీరు నిలిచిన పొలాలలో నీరు తీసివేయడం ద్వారా వేరు కుళ్ళు తెగులును రాకుండా నివారించుకోవచ్చు. ఎక్కువ నీరు నిలిచిన పొలాలలో నీరు తీసివేయడం ద్వారా వేరు కుళ్ళు తెగులును రాకుండా నివారించుకోవచ్చు. నీరు నిలిచిన పొలాలలో మొక్కల మొదల దగ్గర లీటర్ నీటికి 3g కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందును పోయాలి. మొదటగా వేసిన పంట 25 - 30 రోజులు మరియు శాఖీయ దశలో ఉన్న పొలాలలో మొదటి దశలో వచ్చే రసం పీల్చే పురుగుల నివారణకు 5 % వేప గింజల కషాయం పిచికారీ చేసుకోవాలి

నంద్యాల ప్రాంత రైతులు పంట పొలాల్లో లో ఒక ఎకరాకు 8 పసుపు మరియు బులుగు జిగురు అట్టలు రసం పీల్చే పురుగుల నివారణకు
అమర్చుకోవాలి. ఎకరాకు 2 లింగాకర్షక బుట్టలను గులాబీ రంగు పురుగు ఉధృతిని గమనించాడని అమర్చుకోవాలి. ముందు జాగ్రత్తగా ఆకు మచ్చ తెగులు నివారణకు ప్రొపికోనజోల్ @ 1ml/l నీటికి లేక కాపర్ ఆక్సీక్లోరైడ్ 3g/lit నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. రసం పీల్చే పురుగుల ముఖ్యంగా పెను □ంక, తామర పురుగుల నివారణకు ముందు జాగ్రత్తగా 5% వేప గింజల కషాయం లేక వేప నూనె లేక వేప ఆధారిత మందులు లీటర్ నీటికి 5 ml/l (300 లేక 1500 ppm)+ 1.0g సోప్ డిటర్జెంట్ తో పాటు పిచికారీ చేసుకోవాలి. రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఒక ఎకరాకు ఫ్లోనికేమిడ్ 50WG 80g లేక బుప్రోఫెజిన్ 25SC 400ml లేక డైఫెంతియూరోన్ 50WP 240g, 200 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. గులాబీ రంగు పురుగు ఉధృతిని గమనించిన ఎడల ఎకరాకు 2 లింగాకర్షక బుట్టలను అమర్చి లోపల ఉండే ర□్బర్ ల్యూర్‌ని సమయానికి మార్చుకోవాలి